కోరుట్ల: మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

సమస్యల పరిష్కారానికి కృషి

■ ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల
■ కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపల్ సర్వసభ్య సమావేశాలకు హాజరు

కోరుట్ల, జనవరి 24: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తెలిపారు. కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ అత్యవసర సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీల కతీతంగా అన్ని వార్డుల్లోని సమస్యలను పరిష్కరించుకునేందుకు సమష్టిగా కృషి చేద్దామన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య కోరారు. అంతకుముందు అధికారులు పలు అభివృద్ధి పనుల ఆమోదం, బిల్లుల చెల్లింపు కోసం 3 ఎజెండా అంశాలు సభలో ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు పవన్, కమిషనర్ రాజేశ్వర్, డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మి, టీపీవో ప్రవీణ్, టీపీఎస్ రమ్య, మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, జేఏవో శివ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా పట్టణాభివృద్ధి

మెట్‌పల్లి, జనవరి24: రాజకీయాలకతీతంగా పట్టణాభివృద్ధికి కృషి చేద్దామని కోరుట్ల శాసనసభ్యుడు డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అన్ని వార్డుల్లో డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన తొమ్మిది అంశాలతో కూడిన ఎజెండాకు కౌన్సిలర్లు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఏఖీన్‌పూర్ శివారు నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణంతో విలువైన భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులను ఆదుకోవాలని కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కోరుట్లలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదించేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుట్ల, జనవరి 24: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం గణేశ్ భక్త మండలి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆవిష్కరించారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, రాష్ట్ర కార్యదర్శి రేగుల శ్రీకాంత్ తదితరులున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వెల్గటూర్, జనవరి 23: ఎనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కుమ్మరిపల్లి కస్తూర్బా పాఠశాలలోని132 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వెల్గటూర్ వైద్యుడు శ్రావణ్, సీహెచ్‌వో జగన్నాథం, డాక్టర్ స్వప్న, ఏఎన్ఎం అంజలి, విజయ, సంధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్రీడలతో స్నేహభావం

■ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
■ దొరిశెట్టి శంకరమ్మ, సతీశ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్ వేసి ప్రారంభం చేస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, జనవరి 24: క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. వెల్గటూర్ మాజీ జడ్పీటీసీ దొరిశెట్టి వెంకటయ్య సతీమణి శంకరమ్మ, కుమారుడు సతీశ్ జ్ఞాపకార్థం ధర్మపురి నియోజక వర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మండల కేంద్రంలో నిర్వహించగా బుధవారం కొప్పుల ఈశ్వర్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. దొరిశెట్టి వెంకటయ్య గొప్ప సేవా గుణం కలిగిన నాయకుడు అని, తన స్వంత గ్రామమైన వెల్గటూర్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు భూముల విరాళంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఆటలు కొనసాగించాలని కోరారు. టోర్నీలో విజేతలుగా నిలిచిన వారికి రూ. 50 వేలు, రన్నర్‌గా నిలిచిన వారికి రూ. 25 వేల ప్రైజ్ మనీతో పాటు ప్రతి గేమ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రాజక్కపల్లి సర్పంచ్ బొడకుంటి రమేశ్, మ్యాన్ ఆఫ్ ది సిరిస్ మల్లేశం ఇవ్వనున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కునమల్ల లక్ష్మి, ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, సర్పంచులు నక్క మౌనిక-రవితేజ, మారం జలేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాంచందర్ గౌడ్, సింహాచలం జగన్, మాజీ మండల అధ్యక్షుడు మూగల సత్యం, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఉపాధ్యక్షుడు గుండా జగదీశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పొడేటి రవి గౌడ్, వెల్గటూర్ పట్టణ అధ్యక్షుడు రంగు తిరుపతి గౌడ్, నాయకులు సంకోజు తిరుమల్, బందెల నర్సయ్య, మేర్గు అశోక్, ఎర్రోళ్ల మహేశ్, పత్తిపాక మనోహర్, బచ్చల కుమార్, భరత్, వేణు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

జగిత్యాల రూరల్, జనవరి 24: పట్టణంలోని విరూపాక్షి గార్డెన్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రతిభ చూపిన వారికి కలెక్టర్, ఎమ్మెల్యే విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ పాల్గొన్నారు.

ఉద్యమపోరాటంలో భయపడనోళ్లు..

కాంగ్రెసోళ్ల బెదిరింపులకు భయపడతరా

ఉత్తమ సేవలందించిన సర్పంచులతో కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

■ ప్రజాపాలన టైంపాస్ సర్వే
■ పార్టీ వీడినవారు చరిత్ర హీనులు
■ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మారుతీనగర్, జనవరి 24: తెలంగాణ ఉద్యమ పోరాటంలో భయపడనోళ్లు ఇప్పుడు కాంగ్రెసోళ్ల బెదిరింపులకు భయపడతరా అంటూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రశ్నించారు. బుధవారం మెట్‌పల్లిలోని ఆర్ఐ ఫంక్షన్ హాల్లో కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి, మల్లాపూర్, కోరుట్ల, ఇబ్రహీంపట్నం మండలాల సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై ఉత్తమ సర్పంచులను శాలువాలు, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ పథకాలతో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మరోసారి అభివృద్ధిపై ఉద్యమ పోరాటం చేయడానికి అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెసోళ్లు చేయించిన సర్వే టైం పాస్ దని, కేసీఆర్ ఆధ్వర్యంలో ఒక్కరోజే సమగ్ర సర్వే జరిపించి సంక్షేమ పథకాలను అందజేశారని గుర్తు చేశారు. పార్టీ వీడినవారు చరిత్ర హీనులుగా నిలిచిపోతారని చెప్పారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులతో మరోసారి సర్పంచ్‌గా గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ బీఆర్ఎస్ లేకుంటే తెలంగాణ ఆగమైతదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా వ్యవసాయ రంగంపై ఎలాంటి సంస్కరణలను చేపట్టలేదని విమర్శించారు. ప్రజాప్రతినిధులు, నాయకులకు వారి మాయలో పడితే మొదటికే మోసం వస్తుందని హితవు పలికారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన 40 అవార్డుల్లో 13 అవార్డులు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలకు వచ్చాయని గుర్తు చేశారు. కేంద్రం వద్దకు కాంగ్రెసోళ్లు వెళ్లి నిధుల కోసం వ్యవసాయ మోటర్లకు మీటర్లను బిగిచేందుకు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మరోసారి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు

లబ్ధిదారులకు పథకాలు చేరవేస్తాం

■ మంత్రి శ్రీధర్‌బాబు
■ జిల్లా ప్రగతి, అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 24 : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలో గల కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన జిల్లా ప్రగతి, అభివృద్ధిపై బుధవారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమంతో లబ్ధిదారులకు పథకాలు చేరేలా చర్యలు చేపడుతామన్నారు. ముత్యంపేట చెక్కర కర్మాగారాన్ని ప్రారంభించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యేలకు సూచించారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను, యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. నియోజకవర్గాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మంత్రిని కోరారు. మంత్రి అయిన తర్వాత తొలి సారిగా జిల్లాకు వచ్చిన శ్రీధర్‌బాబును కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అడిషనల్ కలెక్టర్లు బీఎస్ లత, టీఎస్ దివాకర, అధికారులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల, కోరుట్ల, చొప్పదండి ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మేడిపెల్లి సత్యం, అడిషనల్ కలెక్టర్లు బీఎస్ లత, టీఎస్ దివాకర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మంత్రి శ్రీధర్ బాబును కోరారు. సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణంలో నిర్మించిన 4,520 డబుల్ బెడ్రూం ఇండ్లలో 3,700 పంపిణీ చేయగా, మిగిలిన 800 ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, రూ.135 కోట్లతో నిర్మించిన రోళ్ల వాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని, అటవీ శాఖ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని, అనుమతులు మంజూరు చేయించి గేట్లు బిగించాలని, జగిత్యాల నియోజకవర్గంలో 30వేల ఎకరాలు, ధర్మపురి నియోజకవర్గంలో 15 వేల ఎకరాలకు సాగు నీరందించే అవకాశం ఉన్న నేపథ్యంలో అటవీ అనుమతులు త్వరగా ఇప్పించాలన్నారు. తొలిసారి జగిత్యాలకు వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, సంజయ్ కల్వకుంట్ల పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు సన్మానం

జగిత్యాల, జనవరి 24: జగిత్యాల నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబును జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో సన్మానించారు. శ్రీధర్ బాబును పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాల, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నాయకులు జువ్వాడి నర్సింగరావు, విజయలక్ష్మి, బండ శంకర్, గిరినాగభూషణం, దేవేందర్ రెడ్డి, కొత్త మోహన్, గాజెంగి నందయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు జగిత్యాలకు రానున్న ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 24: ఎమ్మెల్సీ కవిత గురువారం జగిత్యాలకు రానున్నారు. జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్ ఓ కేసులో జగిత్యాల జైలులో ఉండగా కవిత ములాఖత్ కానున్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు

జగిత్యాల టౌన్, జనవరి 24: జిల్లా కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయాన్ని, ధరూర్ క్యాంప్‌లోని ఉన్నత పాఠశాలను వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు కే సత్యనారాయణరెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాలల్లో అన్ని తరగతుల రిజిసర్లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశ్, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలంచెల్లిన వాహనాల్లో ప్రయాణించవద్దు

జిల్లా రవాణా అధికారి వంశీధర్

జగిత్యాల టౌన్, జనవరి 24: కాల పరిమితి దాటిన వాహనాల్లో ప్రయాణం చేయవద్దని జిల్లా రవాణా అధికారి వంశీధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీట్ బజార్‌లోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా అధికారి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం క్విజ్, వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందించారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు ప్రమీల, కాశీం, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఫిరోజ్, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొడిమ్యాల ఎస్ఐ డీసీఆర్‌బీకి బదిలీ

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 24: కొడిమ్యాల ఎస్ఐ వెంకట్రావును జగిత్యాల డీసీఆర్‌బీకి బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా కొడిమ్యాల ఎస్ఐగా ఎవరికీ పోస్టింగ్ ఇవ్వలేదు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

సారంగాపూర్, జనవరి 23: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చెక్కపెల్లి సత్యం తండ్రి చంద్రయ్య గుండెపోటుతో మృతి చెందగా బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, పార్టీ అధ్యక్షుడు నారపాక రమేశ్, నాయకులు కొల్ముల రమణ, శ్రీనివాస్ రావు, ఆడెపు రవి, జలపతి, బుచ్చన్న, గంగన్న, తిరుపతి, సృజన్, మొగిలి పాల్గొన్నారు.

నూతన నియామకం

మెట్‌పల్లి, జనవరి 24 : పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థ వాసవి గార్డెన్ అధ్యక్షుడిగా కోట కిరణ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మహాసభ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి మైలారపు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు రాంబాబు నియామకపు పత్రాన్ని అందజేశారు. వాసవి గార్డెన్ అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్ నియామకంపై ఫ్రెండ్స్ అసోసియేషన్, సెల్ పాయింట్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, RAKAM DAMODER, S/o. Rakam Narasaiah, R/o. 9-7-252, Vittal Nagar, Post, Godavarikhani, Ramagundam, Peddapalli-505 214, TS. Changed My Name as "RAKAM DAMODAR". NT-319344

★I, DEVARAKONDA BHARATH, S/o. Devarakonda Vijay Kumar, R/o. 21-2-87/10, Markandeya Colony, Godavarikhani, Ramagundam, Peddapalli-505 209, TS. Changed My Name as "DEVARAKONDA BHARATH KUMAR". NT-319344

★I, ANNAJI SWAPNA, W/o. Seepelly Omkara Swamy, R/o. 7-1-9/3/1, G.M. Colony, Godavarikhani, Ramagundam, Peddapalli-505 209. After Marriage, I Changed My Name as "SEEPELLY PADMA". NT-319344

★I, ENUGULA ANIL KUMAR, S/o. Malla Reddy, R/o. 1-51, Banjarupalli, Dharmaram, Peddapalli, T.S. Changed My Name as ENUGU ANJI REDDY S/o. Malla Reddy. NT-319346

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మేమంతా బీఆర్ఎస్‌తోనే

■ మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ■ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత, కౌన్సిలర్లు

మెట్‌పల్లి, జనవరి 24 : తామంతా బీఆర్ఎస్‌తోనే ఉంటామని, ఇటీవల పార్టీ మారిన కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్ద ఆ పార్టీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. బుధవారం బీఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సహకారంతో మెట్‌పల్లి పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత ఆధ్వర్యంలో జరిగే ప్రతి అంశానికి ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు కొందరు చేస్తున్న ప్రచారాలు, అపోహలను ఎవరూ నమ్మవద్దని, తల్లివంటి బీఆర్ఎస్ పార్టీని వీడేది లేదని, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌తోనే ఉన్నామని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో కౌన్సిలర్లుగా గెలిచి బయటకు వెళ్లిన వారి మాటలు విశ్వసించవద్దని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు బర్ల మధులత, మార్గం లక్ష్మి, కొమిరెడ్డి జ్యోతి, ఉజగిరి లక్ష్మి, భీమనాతి భవాని, ద్యావనపల్లి వరలక్ష్మి, ఎనగందుల వనజ, బాల్క ముత్తమ్మ, మన్నే ఖాన్, లంక గంగాధర్, అంగడి పురుషోత్తం, బంగారు కాళ్ల కిశోర్, మొరపు గంగాధర్, నాయకులు డాక్టర్ సత్యనారాయణ, రాజారాం, జియా, బర్ల రమేశ్, ఎనగందుల శ్రీనివాస్‌గౌడ్, ఉజగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ నిర్వాసితుల నిరసన

- మేడిపల్లి వద్ద సర్వే అడ్డగింత

మెట్‌పల్లి రూరల్, జనవరి 24: నిజామాబాద్ జిల్లా పెర్కిట్ నుంచి మంచిర్యాల జిల్లా కేంద్రం వరకు 63వ నంబర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నిర్మించనున్న నాలుగు వరుసల బైపాస్ రహదారిని వ్యతిరేకిస్తూ భూ నిర్వాసితులు చేపట్టిన నిరసన కొనసాగుతోంది. మెట్‌పల్లి మండలం మేడిపల్లిలో జాతీయ రహదారి పక్కన వెల్లుల్ల, మేడిపల్లి గ్రామాల భూ నిర్వాసితులు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం మేడిపల్లి గ్రామం వద్ద సర్వేయర్లు సర్వే పనులు చేపడుతున్నారు. విషయం తెలుసుకున్న రైతులు సర్వేయర్ల వద్దకు చేరుకొని పనులను మరోసారి అడ్డుకున్నారు. దీంతో మెట్‌పల్లి ఆర్ఐ కాంతయ్య అక్కడకు చేరుకొని రైతులను సముదాయించే ప్రయత్నం చేయగా, తమ విలువైన భూములను రహదారికిచ్చేది లేదని తేల్చి చెప్పారు. బైపాస్ రహదారిని రద్దు చేసేంత వరకు తాము సర్వే చేయనివ్వమని స్పష్టం చేశారు. దీంతో సర్వేయర్లు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం రైతులు రిలే నిరాహారదీక్షా శిబిరం వద్దకు వెళ్లి తమ నిరసన కొనసాగించారు.

ఘనంగా డ్రైవర్స్ డే

ఉత్తమ డ్రైవర్లకు సన్మానం

మెట్‌పల్లి, జనవరి 24: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రైవర్స్ డే వేడుకలను బుధవారం నిర్వహించారు. మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ హాజరై ఉత్తమ డ్రైవర్లను శాలువాలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు గట్ల రమేశ్, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

కోరుట్ల, జనవరి 24: పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ డిపో గ్యారెజ్‌లో బుధవారం డ్రైవర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పట్టణ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్ హాజరై ఆర్టీసీ బస్ డ్రైవర్లను శాలువా, పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జీపీ సింగ్ నాయక్, మెకానికల్ అసిస్టెంట్ ఫోర్‌మెన్ ఐఆర్కే రెడ్డి, టీఐ- 2 ప్రమీల, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్, సూపర్‌వైజర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.

గ్రామసభలు

కోరుట్ల రూరల్, జనవరి 24: ధర్మారం, వెంకటాపూర్, గుంలాపూర్, నాగులపేట, సంగెంలో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో ఎక్కల్‌దేవి శ్రీనివాస్, ఎంపీవో నీరజ, ఎంపీఎం శంకర్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో ముగిసిన వేద పారాయణం

హాజరైన మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, విప్ అడ్లూరి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ధర్మపురి, జనవరి 24: పట్టణంలోని నృసింహుడి ఆలయంలో శ్రీప్రేమిక వరద వేద పరిపాలన సభ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పారాయణం బుధవారం పూర్ణాహుతితో ముగిసింది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం ఈ నెల 18 నుంచి బ్రహ్మశ్రీ కేదారి ఘనాపాటి పర్యవేక్షణలో వేద పారాయణం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం 21 మంది వేద పండితులు సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, సంపూర్ణ రుగ్వేద హవనం వంటి పూజలు చేశారు. మధ్యాహ్నం 12గంటలకు పూర్ణాహుతితో క్రతువును ముగించారు. కాగా, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ శాఖ మంత్రి దుద్ద